చిత్తశుద్ధితో పని చేస్తేనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

- మెరుగైన విద్యాబోధన అందించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి కమాన్: అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి కమాన్, మే 16 : ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేస్తూ పేదల విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం పెద్దపల్లి జడ్పీహెచ్ఎస్ బాల, బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై విద్యాబోధనకు సంబంధించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. యువతకు మంచి విద్యా నైపుణ్యాన్ని అందిస్తే సూపర్ పవర్‌గా ఎదుగుతారని, అందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు ఈ నెల 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలీజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీఈవో మాధవి, సంబంధిత అధికారులు ఉన్నారు.

50 శాతం సబ్సిడీపై రైతులకు జీలుగులు, జనుము

పెద్దపల్లి రూరల్, మే 16: వ్యవసాయ భూముల్లో సారాన్ని పెంచాలన్నలక్ష్యంతో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీపై జనుము, జీలుగులు(పచ్చిరొట్ట) విత్తనాలను అందించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ గోదాంలో రైతులకు జీలుగులు(పచ్చిరొట్ట) జనుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో 6 వేల క్వింటాళ్ల జీలుగులు, 600 క్వింటాళ్ల జనుము అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి దోమ ఆదిరెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి కాంతాల అలివేణి, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్లస్వరూప సురేందర్, వ్యవసాయ శాఖ విస్తీర్ణాధికారి వినయ్‌కుమార్, సంబంధిత అధికారులు సిబ్బంది రైతులు ఎర్రం మల్లారెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

చీపుర్లు వచ్చేశాయ్..

'నమస్తే' కథనానికి స్పందన

మహిళా కార్మికులకు అందజేస్తున్న చీపుర్లు.

కోల్‌సిటీ, మే 16 : రామగుండం నగరపాలక సంస్థలోని మహిళా పారిశుధ్య కార్మికులకు పనిముట్లు చేతికి వచ్చాయి. ఈనెల 14వ తేదీన 'నమస్తే తెలంగాణ'లో 'చీపుర్లకు పైసల్లేవట' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో నగర పాలక సంస్థ కమిషనర్(ఎఫ్ఏసీ), స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ స్పందించారు. మహిళా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకొని ముందుగా నగరంలో చెత్తా, చెదారం తొలగించేందుకు ఉపయోగపడే చీపుర్లను తెప్పించారు. కమిషనర్ ఆదేశాలతో నగర పాలక కార్యాలయంలో మహిళా పారిశుధ్య కార్మికులకు ఒక్కొక్కరికీ నాలుగు చీపుర్ల చొప్పున శానిటేషన్ విభాగం అధికారులు అందజేశారు. దీంతో మహిళా కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

జాబ్ మేళాపై జీఎం సమీక్ష


సమావేశంలో జీఎం, అధికారులు

గోదావరిఖని, మే 16 : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సింగరేణి సీఎండీ బలరాం సూచన మేర కు ఆదివారం జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో జరుగు మె గా జాబ్‌మేళాకు సంబంధించి ఏర్పాట్లపై శుక్రవారం ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ జీఎం కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన దాదాపు 100 ప్రవేట్ కంపెనీలు పాల్గొనడం జరుగుతుందని, జాబ్‌మేళా నిర్వహణపై అన్ని రకాల వసతుల ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇబ్బందులు కలుగకుండా సజావుగా జరిగేలా ఏర్పాట్లు ఉండాలని జీఎం ఆదేశాలు జారీ చేశారు. జీఎం క్వాలిటీ బైద్య, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు దాసరి వెంకటేశ్వర్‌రావు, చిలుక శ్రీనివాస్, ఆంజనేయులు, కర్ణ, ఆంజనేయప్రసాద్, జితేందర్‌సింగ్, వరప్రసాద్, రవీందర్‌రెడ్డి, డెనిల్‌కుమార్, వీరారెడ్డి, శ్రావణ్‌కుమార్, హన్మంతరావు, అశోక్‌రావు, శ్రీహర్ష ఉన్నారు.

నకిలీ కంపెనీలను నమ్మి మోస పోవద్దు

మంథని, మే 16: నకిలీ కంపెనీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎస్ఐ రమేశ్ సూచించారు. మంథనిలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ అసోసియేట్స్ ఫైనాన్స్ బ్రాంచ్‌ల చైర్మన్ దోమల రమేశ్‌పై పోలీస్‌స్టేషన్‌లో పలువురు ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసినట్లు శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీ బాలాజీ అసోసియేట్స్ చైర్మన్ దోమల రమేశ్ పెద్దపల్లి, గోదావరిఖనితో పాటు మంథనిలో బ్రాంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఫైనాన్స్ బ్రాంచ్‌ల ద్వారా లోన్లు ఇప్పించేందుకు ఉద్యోగులను నియమించుకున్నారు. ఈ ఉద్యోగుల ద్వారా కష్టమర్లకు లోన్లు ఇచ్చేందుకు లాగిన అమౌంట్ కింద రూ. 3300 ముందుగానే వసూల్ చేశారు. ఈ నేపథ్యంలో గోదావరిఖని, పెద్దపల్లి బ్రాంచ్‌లను ఎత్తి వేయడంతో పాటు మంథనిలోని బ్రాంచ్‌లో కష్టమర్లకు లోన్లు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. అదే విధంగా బ్రాంచ్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు 2 నుంచి 3 నెలల వరకు జీతాలు కూడా ఇవ్వలేదు, కస్టమర్ల నుంచి డబ్బులు వసూల్ చేయడంతో పాటు ఉద్యోగులకు జీతాలు ఇవ్వక పోవడంతో చైర్మన్‌పై పోలీస్‌స్టేషన్‌లో పలువురు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అభాగ్యుల కుటుంబానికి అండగా సీతారామ సేవా సమితి

కోల్‌సిటీ, మే 16: అనారోగ్యంతో అచేతన స్థితిలో భర్త.. కూలీనాలి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న భార్య.. ఇంజినీరింగ్ చదువుతూ ఇంటి అవసరాలకు రాగి జావా అమ్ముతున్న కూతురు. పదో తరగతి చదివి ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి న్యూస్ పేపర్ వేస్తున్న కొడుకు.. వెరసి అభాగ్యులైన ఆ కుటుంబంకు శ్రీ సీతారామ సేవా సమితి అండగా నిలిచింది. శుక్రవారం ఆ కుటుంబానికి తమవంతుగా 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు తక్షణ సాయంగా రూ. 2500 అందజేసి భరోసా ఇచ్చింది. గోదావరిఖని మార్కండేయ కాలనీకి చెందిన దుర్గం రాముకు భార్య రేణుక, పిల్లలు అశ్రిత, వంశీకృష్ణ ఉన్నారు. ల్యాబ్ టెక్నిషియన్‌గా పని చేస్తూ రెండేళ్ల క్రితం పక్షవాతంతో రాము మంచానికి పరిమితమయ్యాడు. ఇక కుటుంబ భారంను తన భుజాన వేసుకొని అతని భార్య కూలినాలి పని చేస్తుంది. ఆ కుటుంబ దీనగాథను తెలుసుకున్న ఎన్టీపీసీకి చెందిన సీతారామ సేవా సమితి సభ్యులు చలించి, సాయం అందజేశారు. సంస్థ అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబంను ఆదుకునేందుకు మానవతా వాదులు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక బాధ్యులు దినేశ్, సుజాత, రాజేశ్వరి, లెనిన్, గౌస్, రమేశ్ పాల్గొన్నారు.

మైనార్టీ కళాశాలల్లో మెరుగైన విద్య

పెద్దపల్లి కమాన్, మే 16 : తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థులకు ఉచితంగా మెరుగైన విద్యాబోధన అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ సొసైటీ (టీఎంఆర్ఐఈఎస్) కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి సురేశ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఫరానా మసీదులో ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ కళాశాలల్లోని ఉచిత వసతి, భోజన సౌకర్యాలు, విద్యపై తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన లెక్చరర్లతో నాణ్యమైన విద్యానందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నంబర్లు 8096286629, 9866527297, 9948978628లో సంప్రదించాలన్నారు. టీఎంఆర్ఐఈఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఎండీ. సుభాన్, ప్రధాన కార్యాలయం అడ్మిషన్ ఇన్‌చార్జి అయేషా సిద్ధిఖి పాల్గొన్నారు.

సబ్సిడీపై వచ్చే జీలుగ విత్తనాలు తీసుకోవాలి

ఎలిగేడు, మే 16 : రైతులు వ్యవసాయ క్షేత్రంలో సబ్సిడీపై వచ్చే జీలుగ(పచ్చిరొట్ట) విత్తనాలను తీసుకొని తమ పొలాల్లో వేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు మండల వ్యవసాయాధికారి ఎం ఉమాపతి రైతులను కోరారు. ఆయన మాట్లాడుతూ, ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాల్లో 30కిలోల జీలుగ విత్తనాల బస్తాలు మొత్తం 834 బస్తాలు ఉన్నాయని, ఒక్కొక్క బస్తాపై ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పోను రూ. 2137.50 పైసలకు రైతుకు అందిస్తున్నామన్నారు. జీలుగ విత్తనాలను రైతులు పొలాల్లో నాటడంతో భూసారం పెరగడంతో పాటు పంటదిగుబడి పెరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దపల్లి రూరల్, మే 16: మండలంలోని రంగంపల్లిలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం మండలంలోని పెద్దబొంకూర్, పెద్దకల్వల, నిట్టూరు, పెద్దపల్లి, రంగంపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పెద్దపల్లి టీజీఎన్‌పీడీసీఎల్ ఏడీఈ సహెచ్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

దేశవ్యాప్త సమ్మె జూలై 9కి వాయిదా

జ్యోతినగర్, మే 16: కేంద్రం వైఖరికి నిరసనగా ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మె జూలై 9కి వాయిదపడినట్లు సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ పేర్కొంది. న్యూఢిల్లీలో గురువారం జరిగిన 11 జాతీయ కార్మిక సంఘాలు, అసోసియేషన్స్, ఫెడరేషన్ల నాయకులు సమావేశంలో 20వ తేదీ సమ్మెను జూలై 9వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని రామగుండం పారిశ్రామిక ప్రాంత కార్మికవర్గం గమనించాలన్నారు. కాగా , ఈ నెల 20న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశంలోని ఐక్యవేదిక నిర్ణయం తీసుకుందని సీఐటీయూ ఏరియా కమిటీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బిక్షపతి, కోశాధికారి రమాచారిలు పేర్కొన్నారు.

వివాహ వేడుకల్లో ప్రముఖులు

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తదితరులు

'నమస్తే తెలంగాణ' దినపత్రిక కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కడపత్రి ప్రకాశ్‌రావు కూతురు వివాహం శుక్రవారం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లి ఎక్స్ రోడ్ వద్ద గల వసుధ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి
- డెంగీ నివారణపై అవగాహన ర్యాలీలు

పెద్దపల్లి టౌన్ : ర్యాలీ తీస్తున్న వైద్యాధికారులు

పెద్దపల్లి టౌన్, మే 16: జిల్లాలో డెంగ్యూ ప్రబలకుండా ఉండేందుకు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి అన్నప్రసన్న కుమారి సూచించారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాల్యీ తీశారు. ప్రతి ఒక్కరూ వచ్చే వానకాలంలో ఇంటి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమల పెరుగుదలను అరికట్టాలని, ముఖ్యంగా పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు దోమల నివారణకు ఎప్పటికప్పుడు డ్రైనేజీల్లో క్లోరినేషన్, బ్లీచింగ్ ఫౌడర్ వెదజల్లాలని సూచించారు. నిత్యం పంచాయతీ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక్కడ డాక్టర్ బీ, శ్రీరాములు, ప్రోగాం అధికారి డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, మే 16: చిన్న దోమ సైతం ప్రాణాంతకరమైందని మండల వైద్యాధికారి అమరేందర్ రావు అన్నారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలో డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. వైద్య సిబ్బంది పీహెచ్ఎన్ గ్రేసిమణి, స్టాఫ్ నర్స్ రవళి, ఝాన్సీ, ఎల్ టీ అనిల్, ఫార్మసిస్ట్ జగదీశ్, ఏఎన్ఎంలు ప్రవంతి, రమాదేవి, దుర్గమ్మ, కళావతి, సునీత తదితరులున్నారు.

ధర్మారం, మే 16 : ప్రపంచ డెంగ్యూ వ్యాధినివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని నంది మేడారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.అనుదీప్, డా. సుస్మిత ఆధ్వర్యంలో ర్యాలీ అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్, మే16: జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా కాల్వశ్రీరాంపూర్‌లో డెంగ్యూ పై శుక్రవారం గ్రామస్తులకు డాక్టర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. హెచ్ఈవో సరస్వతి, పీహెచ్ఎన్ భా గ్యలక్ష్మి, హెచ్ఈవో శ్రీనివాస్ వినీత్, హెల్త్ సూపర్‌వైజర్ నీరజ, ఏపీఎం కనుకయ్య, ఏఎన్ఎం సరోజన పాల్గొన్నారు.

రామగిరి మే 16 : జాతీయ డెంగీ నివారణ దినం పురస్కరించుకోని శుక్రవారం బేగంపేటలో డెంగ్యూ వ్యాధి నివారణపై మండల వైద్యాధికారి ప్రదీప్ ఆధ్వర్యంలో ర్యాలీ తీశారు. సీహెచ్‌వో భరత్, ఏఎన్ఎం మణెమ్మ పాల్గొన్నారు.

అక్రమంగా కేసులు పెడితే ఊరుకోం..

మాజీ జడ్పీటీసీ రాములు యాదవ్

ఓదెల, మే 16: కొలనూర్ గ్రామంలోని చెరువులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టిని తరలిస్తే ప్రశ్నించిన గ్రామస్తులపై కేసులు పెడితే ఊరుకోమని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు గంట రాములు యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో రాములు యాదవ్ మాట్లాడుతూ, లారీల్లో అధికంగా మట్టిని తరలిస్తుంటే ప్రశ్నించిన యువకులపై కేసులు పెట్టడమేటన్నారు. గతంలో అక్రమం అన్న ఎమ్మెల్యే ఇప్పుడు అలాంటివే చేస్తే ఏట్లా సక్రమైనాయన్నారు. అక్కడి రైతులను సంప్రదించకుండా కలెక్టర్ పర్మిషన్ ఇచ్చాడని చెప్పి ఇటుక బట్టీల వారికి లాభం చేకూరే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. అధికారుల తీరు పై ఉన్నతస్థాయిలో ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ ఆగడాలను సహించబోమని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు కనికిరెడ్డి సతీశ్, ఆరెల్లి మొండయ్యగౌడ్, మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

లద్నాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

రామగిరి మే 16 : లద్నాపూర్ గ్రామంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్టినరోజు వేడుకలు గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండలాధ్యక్షుడు శంకేసి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ హాజరై బర్త్ డే కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి బర్ల కుమార్, మాజీ ఎంపీటీసీలు మేడగోని ఉమ-రాజయ్య, రొడ్డ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బడికెల విజయ-శ్రీనివాస్, నాయకులు కాపర భాస్కర్, అసం తిరుపతి, గెల్లు బార్గవ్, గౌరై రవి, రామిండ్ల దుర్గయ్య, రామిండ్ల సునీల్, చిప్ప రాజు, కలవేన సదానందం, కలవేన సంపత్, అక్కపాక ఓదెలు, అసం రమేశ్, సంగె సాయి కిరణ్, పొట్ల సతీష్, మంధిని కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

బక్రీద్ నిర్వాహకులకు కౌన్సెలింగ్

పెద్దపల్లి టౌన్, మే 16: పెద్దపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న పశువధశాలల నిర్వాహకులు వైద్యాధికారి అనుమతి లేకుండా పశువులను వధిచరాదని ఏసీపీ గజ్జి కృష్ణ అన్నారు. శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో పశువధశాలల నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, పశువుల కబేల స్థలాలను శుభ్రంగా ఉంచాలని, పక్కన నివసిస్తున్న కుటుంబాలకు వాసన రాకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ లక్ష్మణరావు ఉన్నారు.

ఎన్టీపీసీలో స్వచ్ఛ పక్వాడ ప్రారంభం

జ్యోతినగర్, మే 16: ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో శుక్రవారం యాజమాన్యం పరిసరాల శుభ్రతపై స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీపీసీ దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత, ఆపరేషన్ అండ్ మెయింటెన్సీ జీఎం కేసీ సింఘూరాయ్, సలీంపాష తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

మంథని రూరల్, మే 16 : విద్యుత్ ఘా తంతో ఆవు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని నాగెపెల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ ఆవు ఎస్ఎస్ 29 ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్‌వైర్‌కు తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు వేడుకున్నారు.

పేద కుటుంబానికి ఇల్లు నిర్మించిన మక్కాన్‌సింగ్ సేవాసమితి

గోదావరిఖని, మే 16: రామగుండం నగరపాలక సంస్థ పరిధి 35వ డివిజన్‌లో గురిశెట్టి శంకర్ శ్యామల నిరుపేద కుటుంబానికి మక్కాన్‌సింగ్ సేవాసమితి ఇంటి నిర్మాణం చేయించి బహూకరించింది. ఈ మేరకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ గాజుల కిరణ్, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రిక్ బైక్ దగ్ధం

రాయికల్, మే 16: రాయికల్ పట్టణంలో నీలి పెద్ద రాముకు చెందిన ఎలక్ట్రిక్ బైక్ షార్ట్ సర్క్యూట్‌తో శుక్రవారం దగ్ధమైంది. పట్టణంలోని తమ తోట వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా వాహనం నుంచి ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన యజమాని బ్యాటరీ స్విచ్ ఆఫ్ చేసినా దగ్ధమైనట్లు తెలిపాడు.

లబ్ధిదారుల జాబితా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కోల్‌సిటీ, మే 16: ఇందిరమ్మ ఇండ్లు, పీఎంవై, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ ఆదేశించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులతో శుక్రవారం ఆయా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

అసభ్యకర పోస్ట్ చేసిన వ్యక్తికి జైలు

ఫర్టిలైజర్‌సిటీ, మే 16 : మాజీ జడ్పీటీసీపై ఫేస్‌బుక్‌లో అసభ్యకరంగా పోస్టింగ్ చేసిన కేసులో నిందితుడు లింగాపూర్‌కు చెందిన నిమ్మరాజుల రవికి నాలుగు నెలల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ గోదావరిఖని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్‌రెడ్డి శుక్రవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2020, మార్చి30న అప్పటి పాలకుర్తి జడ్పీటీసీ లింగాపూర్ గ్రామానికి చెందిన కందుల సంధ్యారాణిని ఉద్దేశించి నిమ్మరాజుల రవి అసభ్యకరంగా ఫేస్‌బుక్‌లో పోస్టింగ్ చేశాడు. మరుసటి రోజున సంధ్యారాణి అప్పటి అంతర్గాం ఎస్ఐ రామకృష్ణకు ఫిర్యాదు చేయగా, నిమ్మరాజుల రవిపై కేసునమోదుతో చార్జిషీట్ దాఖలు అయ్యాయి. అనంతరం కోర్టు డ్యూటీ ఆఫీసర్ నాగరాజు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నహేద ఫర్వీన్ ప్రాసిక్యూషన్ తరుపున తన వాదనలను వినిపించారు. దీంతో నిందితునిపై నేరం రుజువుతో జైలు శిక్ష ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

అవగాహన సదస్సు

పెద్దపల్లి, మే16 : శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు, మేకల పంపకంపై శుక్రవారం స్థానిక అమర్ చంద కల్యాణ మండపంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గొర్రెల పెంపకం దారులకు శాస్త్రీయ పద్ధతిలో పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు గొర్రెల మేకల పెంపకంపై పెంపకదారులకు శిక్షణ ఇచ్చారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై మాట్లాడారు. యాదవులంటే నమ్మకమని, ఇలాంటి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామమన్నారు. యాదవుల ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జాతీయ మాంస పరిశోధన సంస్థ డైరెక్టర్ బర్బుద్దే, శాస్త్రవేత్తలు, బసవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డిలు గొర్రెల పెంపకంలో ఆధునిక పద్ధతిలో పాటించాల్సిన మెలుకువలను వివరించారు. అనంతరం గొర్ల కాపరులకు ఎమ్మెల్యే గొర్రెల మెడిసిన్ కిట్టు, గొడుగులను పంపిణీ చేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాద వ్, సీఐ ప్రవీణ్ కుమార్ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశ్ యాదవ్, మారం తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేత

సుల్తానాబాద్‌రూరల్, మే16 : మండలంలోని గర్రెపల్లికి చెందిన బోగిరి గట్టయ్య స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఎస్‌బీజే జనరల్ ఇన్సూరెన్స్ రూ. వెయ్యి ప్రిమియంను చెల్లించడం జరిగింది. కాగా, గట్టయ్య యాక్సిడెంట్‌లో చనిపోవడంతో ప్రిమియం చెల్లించగా రూ. 20 లక్షల చెక్కును నామినీ బోగిరి రాజేశ్వరికి శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ బాలానాగు అందించారు. ఎస్ఎంవో సుబ్బరావు, ఎస్ఎంబి సాయికిష్ణ, బ్యాంక్ మేనేజర్ దేవేందర్, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

సాఫీగా ధాన్యం కొనుగోళ్లు

పెద్దపల్లి, మే 16 : జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగుతోందని అదనపు కలెక్టర్ దాసరి వేణు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ధాన్యం కొనుగోలుపై విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 319 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, ఇప్పటి వరకు 35, 007 మంది రైతుల నుంచి రూ. 592.78 కోట్ల విలువ గల 2,56, 810 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 30,210 మంది రైతులకు రూ.500.12 కోట్లు బ్యాంకు ఖాతాలో జమ చేశామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో సన్నరకం ధాన్యం బోనస్ డబ్బులు సైతం జమ అవుతాయని పేర్కొన్నారు. రవాణా వాహనాలు, హమాలీ కూలీల కోరత లేదని స్పష్టం చేశారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచి

కేక్ తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

మంథని రూరల్, మే 16 : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్టిన వేడుకలు బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని బిట్టుపల్లిలో మాజీ సర్పంచ్ పోగుల సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

చివరి గింజ వరకు కొనుగోళ్లు

పెద్దపల్లి, మే 16: రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి, కొనుగోలు చేయాలని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ వేణు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ నెలాఖరు వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వీసీలో కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో పాటు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అధికారులు పాల్గొన్నారు.

పందులను పట్టణానికి దూరంగా పెంచాలి

పెద్దపల్లి, మే 16 : పెద్దపల్లి పట్టణానికి దూరంగా పందులను పెంచాలని కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పందులు పెంపకదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇండ్ల మధ్యలో పందులను పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పందులు పట్టణంలో సంచరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పట్టణానికి దూరంగా పందులను పెంచాలని, లేకుంటే మున్సిపల్ చట్ట ప్రకారం.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వార్డ్ ఆఫీసర్లు అనిల్, ప్రదీప్, సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి రూరల్, మే 16: పెద్దపల్లి మండంలోని పెద్ద బొంకూర్‌లో కరీంనగర్‌కు చెందిన మెడికవర్ దవాఖాన వైద్యబృందంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డాక్టర్ బీరకాయల లోకేశ్, డాక్టర్ నాగరాజు, గుర్రం కిరణ్, కోట కర్ణాకర్, పంచాయతీ కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు

ఉద్యోగోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు

ఫర్టిలైజర్‌సిటీ, మే 16 : ఉద్యోగోన్నతుల ద్వారానే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. కమిషనరేట్ ఆర్మ్‌డ్ విభాగంలో పనిచేస్తున్న ఏఆర్ కానిస్టేబుల్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా, హెడ్‌కానిస్టేబుళ్లు ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా సీపీ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో వారిని అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను వారికి అలంకరించి మాట్లాడారు. పదోన్నతి పొందిన అధికారులు ఎలాంటి రిమార్క్ లేకుండా మిగిలిన సర్వీసును పూర్తిలో మంచి పనితీరు కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలన్నారు. ఆర్ఐ అడ్మిన్ దామోదర్, సిబ్బంది ఉన్నారు.

ఏఐటీయూసీలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు

గోదావరిఖని, మే 16: సింగరేణి ఆర్జీ-1లోని ఎస్ అండ్‌పీసీలోప్రవేటు సెక్యూరిటీగార్డులు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీలో చేరారు. వారికి ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ-1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఎస్ అండ్‌పీసీ విభాగం కార్యదర్శి రెడ్డి వెంకటస్వామి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ-1 అధ్యక్షుడు ఎంఏ గౌస్‌లు యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, లక్ష్మీపతి ఉన్నారు.

పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

ఎలిగేడు,మే 16: జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం 16వ తేదీ నుంచి 29 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పేరెట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్న క్రమంలో ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పీటీఎస్ మీటింగ్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్‌రావు నిర్వహించారు. ఈ సమావేశానికి ఐకేపీ ఏపీఎంలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ఎస్ఎల్ఎఫ్ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు హాజరై కార్యక్రమాలపై చర్చ జరిపారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

ముత్తారం, మే 16: మండలంలోని లక్కారం, కాసిపల్లి, మచ్చుపేట తదితర గ్రామాల్లో నాటు సారాయి అమ్మకాలు జరుపుతూ మంథని ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ వ్యక్తులను ముత్తారం తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఎదుట శుక్రవారం బైండోవర్ చేశారు. ఒక సంవత్సర కాలానికి లక్ష రూపాయల జరిమానాతో బైండోర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్, రాజ్ కుమార్, శ్రీను, రవి ఉన్నారు.